643) సామంతం / సామ

ప॥ హరియే యెరుగును అందరిబ్రదుకులు । యిరవై యీతని యెఱుగుటే మేలు ॥

చ॥ వెనకటి బ్రహ్మలు వేవేలసంఖ్యలు । యెనసి బ్రహ్మాండము లేలిరట ।
పెనగొని వారలుపేరులు మరచిరి । మనుజకిరీటము మరెవ డెరుగు ॥

చ॥ అని దొల్లి మును లనంతకోట్లు । చేసిరి తపములు సేసలుగా ।
యేసిరు లందరి యెరగ రెవ్వరును । వేసపునరులకు విధి యేదో ॥

చ॥ కల వనేకములు కర్మమార్గములు । పలుదేవత లిటు పాటించిరి ।
బలిమి శ్రీవేంకటపతికి మొరలిడి । వెలసిరి తుద నిదే నెర విందరికి ॥